

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,15 నవంబర్ 2025
8 పేజీలు


### నాణ్యమైన భోజనం అందించని
# ఏజెన్సీలపై చర్యలు

- ముసునూరు,పెదవేగి,పెదపాడు,ఉంగుటూరు ఎంఈఓలకు షోకాజ్ నోటీసులు
- ఎట్టి పరిస్థితులలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దు
- అంగన్వాడీ కేంద్రాల అధ్వాన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆగ్రహం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై,సక్రమంగాపర్యవేక్షించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. పాఠశాలలు, వసతిగృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో బోజన పథకం అమలులపై సంబంధితశాఖల అధికారులు, ఎంఈఓలతోశు క్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యార్థులలో పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంను అమలు చేస్తున్నదని, అటువంటి పథకాన్ని సక్రమంగా అమలుచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలోను రాజీ పడవద్దని, నాణ్యమైన బియ్యం, కూరగాయలు, ఆహార తయారీ పదార్థాలు నాణ్యతో ఉండేలా చూడాలని, భోజనం తప్పనిసరిగా పూర్తి శుచి,రుచిగా ఉండాలన్నారు. కొన్ని పాఠశాలల్లో భోజనం రుచిగా లేని కారణంగా కొంతమంది విద్యార్థులు భోజనం స్వీకరించడం లేదని, అందుకుగల కారణాలు, లోపాలను గుర్తించినూరుశాతం మంది విద్యార్థులు భోజనం స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న బొజనంపై

- తరువాయి 2లో..

### వికసిత భారత్ సాధనలో
# ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర

- కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ






**విశాఖపట్నం,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాకారం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న చురుకైన విధానాల కారణంగా ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోంది అని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. విశాఖపట్నంలో రెండు రోజులపాటు జరిగేస భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు పీయుష్ గో, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు నారా లోకేష్,నాదెండ్లమనోహర్ తదితరులతో కలసి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ సభలో శ్రీనివాస వర్మ మాట్లాడుతూ విశాఖ సిఐఐభాగస్వామ్యసదస్సునూతన ఆవిష్కరణలు, సుస్థిరత,సమ్మిళితవృద్ధి ద్వారా ముందుకు నడిపించబడే 'వికసిత భారత్' అనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీదార్శనికతను గుర్తు చేస్తోందన్నారు. గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్షలకోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని,అది రాష్ట్ర అభివృద్ధి పట్ల కేంద్రప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను స్పష్టం చేస్తోందన్నారు. ప్రధాని మోడీ బలమైన దార్శనికత,

- తరువాయి 2లో..

## తడికలపూడిలో అక్రమరేషన్ బియ్యం పట్టివేత

### నలుగురిపై కేసు నమోదు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** కామవరపుకోట మండలంలోని తడికలపూడిలో గురువారం రాత్రి అక్రమ రేషన్ బియ్యం రవాణాపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.నాగేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు తడికలపూడిలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో తడికలపూడిలో 43.40 క్వింటాళ్ళరేషన్‌బియ్యం అక్రమంగా రవాణా జరుగుచున్న ట్లు గుర్తించారు. స్థానిక రైస్‌మిల్లోకిలో రు.15కు కొని పిఠాపురంకు చెందిన ఇద్దరు వ్యక్తులకు కిలో రు.22కు అమ్ముతున్నట్టు డ్రైవర్‌చెప్పడంతో రు.1లక్ష,73 వేల,600లు విలువ కలిగిన

- తరువాయి 2లో..

### ఎన్డీఏ కూటమి ఘన విజయంపై
# ఎంపీ పుట్టా మహేష్ హర్షం

- అభివృద్ధికి పట్టం కట్టిన బీహార్ ఓటర్లు అని వ్యాఖ్య



**ఏలూరు/ఢిల్లీ,మేజర్‌న్యూస్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ బీహార్ లో ప్రతిపక్ష కూటమి ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చినా, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా బీహార్ యువత, ప్రజలు వాటిని నమ్మకుండా,విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయటం సంతోషకరమన్నారు. ఈ అద్భుత విజయం అందించిన బీహార్ ఓటర్లకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. డబల్ ఇంజన్ సర్కార్‌తో ఇక బీహార్‌లో అభివృద్ధి మరింత వేగంగా దూసుకెళుతుందనే విశ్వాసం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్,అభివృద్ధి

- తరువాయి 2లో..

## మాజీ సిఎం జగన్‌తో ఏలూరు నేతల భేటీ



**తాడేపల్లి /ఏలూరు,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని గుంటూరు జిల్లా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు కలిసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జెపి),రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు,జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్ గురునాథ్ వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఏలూరు నియోజవర్గంలో జరుగుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమాలు తెలిపారు.

## 7 సంవత్సరాలుగా పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడు అరెస్టు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** హత్య కేసులో ముద్దాయిగా నమోదై సుదీర్ఘకాలంగా కోర్టుకు హాజరు కాకుండా పరారీలోఉన్న నిందితుడు. గుడివాడకు చెందిన గూడవల్లి స్టీవెన్‌ను భీమడోలు పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నాన్ బైలబుల్ వారంట్ అమలు కోసం భీమడోలుకోర్టులో హాజరు పరిచారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 2007వ సంవత్సరంలో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదైన హత్యా నేరంలో నిందితునిగా గూడవల్లి స్టీవెన్ ఉన్నారు. 2018వ సంవత్సరం నుంచి కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా, పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నారు. నిందితున్ని అదుపులోనికి తీసుకునేందుకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,సిఐ యు.జె. విల్సన్ ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో ఎస్సై మదీనా భాషతో పాటు,హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ సురేష్ సభ్యులుగా ప్రత్యేక బృందంనిందితుడి కదలికలపై సుదీర్ఘ నిఘా కొనసాగిస్తూ గాలింపు చర్యలను చేపట్టి 7సంవత్సరాలుగా

- తరువాయి 2లో..

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



కైకలూరు,మేజర్ న్యూస్, ఈరోజు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి వి. వి. ఎన్. వి. లక్ష్మి స్థానిక మాతా ఇంగ్లీష్ మీడియం స్కూల్, నందు నిర్వహించారు. ముందుగా చిన్నారులందరికీ జాతీయ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చుట్టూ ఆరోగ్య కర వాతావరణం ఉండాలన్నారు. పాఠశాల స్థాయి నుంచి వారికి మనోవికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన,ఆహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవటం వల్ల జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు చదువుతున్న స్కూల్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ,బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యానెల్ లాయర్స్ పి.పవన్ కాంత్,డి.శివప్రసాద్,స్కూల్ హెడ్మాస్టర్ థామస్, కైకలూరు టౌన్ ఎ.ఎస్.ఐపి.పూర్ణచంద్రరావు, కానిస్టేబుల్ ఎన్.వెంకటేశ్వరరావు, స్కూల్ సిబ్బంది,పి.ఎల్.వి.లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ల విలీనాన్ని ఆపాలి



యలమంచిలి,మేజర్న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతు న్నారనే కారణంతో అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలలలో విలీనం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వెంటనే ఆపాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బూరుగుపల్లి, దొడ్డిపట్ల, గుంపర్రు, మట్లపాలెం, యలమంచిలి,చించినాడ, మేడపాడు ఏనుగువాని లంక తదితర గ్రామాలలోని ఆయా పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐడి మండల కార్యదర్శి దేవ సుధాకర్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మశ్రీ,దేవి, రజని,మహాలక్ష్మి, ఇంద్రాణి, దుర్గా, లక్ష్మీ,రమణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## : ఎమ్మెల్యే డా.కామినేని



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ముదినేపల్లి గ్రేడ్ 3 శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ ఈ వారోత్సవాలను విద్యార్థులు , పుస్తక పఠన ప్రియులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాలలో విద్యార్థులతో పాటు మహిళలు , గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి ఎం శ్రీదేవి , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ,జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ,జనసేన, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య , సత్యవోలు నాగలక్ష్మి ,నాయకులు బొర్రా చలమయ్య ,కోడూరు శేషుబాబు, పోసిన పాండురంగారావు , మోటేపల్లి హనుమన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఉపయోగించుకోండి



కైకలూరు,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ,అందుకు సెల్ నెంబర్ 9552300009కి వాట్సాప్లో 'హాయ్' అని లేదా మీకు అవసరమైన సేవ గురించి టైప్ చేసి సందేశం పంపాలని ఎంపీడీఓ కె.రమణబాబు అన్నారు. మండలంలోని కానుకొల్లు గ్రామంలో శుక్రవారం వాట్సాప్ గవర్నెన్స్ సేవలు గూర్చి ప్రజలకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ప్రభుత్వ సేవలు, సర్టిఫికెట్లు, బస్ టికెట్లు బుక్ చేయడం వంటివి ఎక్కడకు వెళ్లకుండా పొందవచ్చన్నారు. మీ ఫోన్లో ఈ నంబర్ను "మన మిత్ర" పేరుతో సేవ్ చేసుకోండి: 9552300009. సందేశం పంపండి:

ఆ నంబర్కు వాట్స్ అప్ ద్వారా "హాయ్" అని లేదా మీకు కావలసిన సేవ గురించి సాధారణంగా సందేశం పంపండి. మీకు అందుబాటులో ఉన్న సేవల జాబితా వస్తుంది. ఆజాబితా నుండి మీకు కావలసిన సేవను ఎంచుకోండి. మీరు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోవడం, బిల్లులు చెల్లించడం, ఆర్టీసీ టికెట్లు బుక్ చేసుకోవడం వంటి అనేక సేవలను ఈ చాట్ ద్వారానే పొందవచ్చునీ వివరించారు.

## చాచా నెహ్రూకు ఘన నివాళులు



ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ : ఏలూరు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మానూర్ శివారు గ్రామంలో మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గ్రామంలో వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తేర ప్రసాద్, టి అరుణ ఉపాధ్యాయురాలు బాల బాలికల చేత గులాబీ పువ్వులు,జాతీయ జెండాలు పట్టుకుని నెహ్రూ చిత్రపటాలతో గ్రామపురవీధుల గుండా చాచాజీ కి జై జై అంటూ నినాదాలు చేస్తూ మానూరు సెంటర్ వరకు చేరుకొని జాతీయ స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమానికి చేబ్రోలు జ్వానేష్ అనే విద్యార్థిని విద్యార్థులకు స్వీట్,హాట్ అందజేశారు. రెవ.ఫాదర్ మరపట్ల జోసెఫ్ మానూరు విచారణ కర్తలు పిల్లలకు చాక్లెట్లు పంచారు. పాఠశాల చైర్ పర్సన్ పేరం రాము, తేర. సుధాకర్ వార్డ్ మెంబర్, జి బాలస్వామి, వి ముఖర్జీ, అంగన్వాడి టీచర్ లలిత కుమారి, పి కుమారి, కడియం అమూల్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న డైరెక్టర్ హరీష్ శంకర్



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : ప్రముఖ దైవ క్షేత్రం నత్తా రామేశ్వరం లోని త్రిలింగ క్షేత్రాన్ని సిరి డైరెక్టర్ హరీష్ శంకర్ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. కార్తీక మాసంలో పరమశివుడు క్షేత్రమైన రామేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సీతా సమేత శ్రీ రాముడు పరశురాముడు, లక్ష్మణుడు నడియాడిన ప్రాంతాన్ని దర్శించడం వారు ప్రతిష్టించిన విగ్రహాన్ని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుప్రతంగా భావిస్తున్నానని సినీ డైరెక్టర్ హరీష్ శంకర్ అన్నారు. తెలుగు యువత మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి త్రిలింగ క్షేత్రం చిత్రపటాన్ని బహుకరించారు. అర్చక పండితులు రామేశ్వర పు రామేశ్వర స్వామి, కాశీభట్ల సూర్యనారాయణ మూర్తి, సత్తిబాబు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించని ఏజెన్సీలపై చర్యలు

మొదటిపేజి తరువాయి

విద్యార్థులు, తల్లితండ్రుల సూచనలు,అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. సక్రమంగాపాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలునిర్వహించని ముసునూరు, పెదవేగి, పెదపాడు, ఉంగుటూరు ఎంఈఓలకు షోకాజ్ నోటీసులుజారీచేయాలనీ కలెక్టర్డీఈఓని ఆదేశించారు .ఇటీవల ఆహార కమిషన్ సభ్యులు తనిఖీలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, మహిళలకు అందించే ఆహారం నాణ్యత లేకపోవడం,నూనె, గుడ్లు వంటి స్టాక్ సక్రమంగా లేనట్లుగా గుర్తించారని, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఇంత అధ్వాన్న పరిస్థితులలో ఉండడంపై ఐసిడిఎస్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు సరైన పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడంతో ఎటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు చేసిన వివరాలను తనకి సమర్పించాలని కలెక్టర్ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి శారద, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మూర్తి, డిఎస్ ఓ విలియమ్స్,ఎంఈఓలు, ప్రభృతులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సాధనలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర

మొదటిపేజి తరువాయి

సీఎం చంద్రబాబు చురుకైన నాయకత్వ సహకారం ఆంధ్రప్రదేశ్ను అపూర్వమైన ప్రయోజనకరమైన స్థితిలో ఉంచుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వ్యాపార–స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడంలో సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో గణనీయమైన పురోగతిని సాధించింది అని ఆయన పేర్కొన్నారు.

**– ఏపీలో ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి పూర్తి సహకారం –**

నక్కపల్లిలో ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఏర్పాటు చేయనున్న 17.5 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ను సులభతరం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రయత్నాలను శ్రీనివాస వర్మ ప్రశంసించారు. వారి ప్రయత్నాలకు తోడ్పాటునందిస్తూ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఛత్తీస్గఢ్ నుండి నక్కపల్లిలోని స్టీల్ ప్లాంట్కు 267 కి.మీ. ఐరన్–ఓర్ స్లర్రీ పైప్లైన్ను ఆమోదించిందని అన్నారు. దీనివల్ల తక్కువ ఉద్గారాలు, తక్కువ ఖర్చుతో కూడిన లాజిస్టిక్స్ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## తడికలపూడిలో అక్రమరేషన్ బియ్యం పట్టివేత

మొదటిపేజి తరువాయి

బియ్యం, రు.5లక్షలు విలువైన వాహనం సీజ్ చేశారు. ఈ క్రమంలోనే తడికలపూడికి చెందిన ఓవ్యక్తితో పాటు పిఠాపురంకు చెందిన ఇద్దరు వ్యక్తులు, డ్రైవర్తో మొత్తంనలుగురిపైనిత్యావసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్.ఐ సీహెచ్. రంజిత్ కుమార్, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ఘన విజయంపై ఎంపీ పుట్టా మహేష్ హర్షం

మొదటిపేజి తరువాయి

అనేది నిరంతరాయంగా కొనసాగాలంటే ఏ రాష్ట్రంలోనైనా ఒకే ప్రభుత్వం స్థిరంగా అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బీహార్లో ఘన విజయానికి కారకులైన ప్రధాని నరేంద్ర మోదీకి, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు,ఎల్జేపీ నేత చిరాగ్ పాసవాన్ కు, ఇతర ఎన్డీఏ నేతలకు, అదేవిధంగా బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్డీఏ కూటమి విజయానికి తనవంతు కృషి చేసిన యువనేత నారా లోకేష్కి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

## 7 సంవత్సరాలుగా పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడు అరెస్టు

మొదటిపేజి తరువాయి

పరారీలో ఉన్న నిందితున్ని అదుపులోనికి తీసుకున్నారు. కోర్టులో హాజరు పరిచారు. పరారీలో ఉన్న నిందితున్ని అదుపులోనికి తీసుకొని కోర్టుకు హాజరు పరిచిన సిఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందాన్ని జిల్లా అధికారులు అభినందించారు.

# ఘనంగా ప్రారంభమైన 58వ గ్రంధాలయ వారోత్సవాలు





**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామం లో బాలల దినోత్సవం పురస్కరించుకొని శ్రీసీతా రామ రాజు విజ్ఞాన ప్రభా లైబ్రరీ శాఖ గ్రంధాలయంలో శుక్రవారం 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం ఘనంగా ప్రారంభం మాయ్యాయి. ముందుగా జాతీయ నాయకులవిగ్రహాలకు గ్రామ పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రారంభ సభకు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెనమత్స సూర్య నారాయణ రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిలుగా దాసరి రత్న రాజు , పాల వలస తులసీ రావు, దేవల్ల ప్రసాద్,దేవల్ల రామ కోటి మోహన్, పెనమత్స కాశీ విశ్వనాధ రాజు ,తాళాబత్తుల గాంధీ,భూపతి రాజు రామ సీత, గాదె జనార్ధన్ గుప్త, కుక్కల సత్యనారాయణ , గొడవర్తి జానాకీ రామ చంద్రం, పెనమత్స సూర్య నారాయణ రాజు,పెనమత్స సుబ్బరాజు, కొప్పర్తి నరసింహ మూర్తి ,జిన్నూరు హై స్కూల్ హెచ్ ఎమ్ శివ జ్యోతి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని కమిటీ వైస్ ప్రెసిడెంట్ బూడి కృష్ణ తెలిపారు. సభా కార్యక్రమం కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు నిర్వహించారు. వందన సమర్పణ సహాయ కార్యదర్శి ఆచంట సాయిరాం చేశారు. అభివృద్ధి కమిటీ కార్య వర్గ సభ్యులు వల్లూరి నాగ దుర్గ ప్రసాద్, చింత పల్లి శ్రీనివాస్, కేసరపల్లి జయరాజ్, ఇళ్ల జనార్ధ రావు, కుక్కల చైతన్య,నోమిసి సాయి బాబు పాల్గొన్నారు.గ్రంథ పాలకురాలు బత్తుల జోగారారత్నం గ్రంధాలయ వార్షికోత్సవ నివేదిక అందించి, ప్రతిజ్ఞ చేయించారు.

## బీహార్ ఘన విజయం పై నూజివీడు బిజెపి శ్రేణుల సంబరాలు



**నూజివీడు,మేజర్ న్యూస్:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డిఏ కూటమి అఖండ విజయాన్ని సాధించటం పట్ల నూజివీడు బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.శుక్రువారం సాయంత్రం స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్‌లో పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అఖండ విజయాన్ని అందించి బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్రమోది నాయకత్వాన్ని బలపరచ్చారని నాగరాణి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఓట్లు చోరీ అని అసత్య ప్రచారంతో రాజకీయ లబ్ది పొందాలని చూసిన మహా కూటమికి ప్రజల మనస్సులని చోరీ చేసి నరేంద్ర మోదీ గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ఈ విజయోత్సవ సంబరాలలో సీనియర్ నాయకులు వై.ఎస్.దొరై, ఎం.రాజశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాదికారి, కూటమి సమన్వయ కర్త మాటూరి రవికాంత్,కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్, పట్టణ పార్టీ ఇంచార్జ్ దొడ్డా నాగరాజు,ముసునూరు మండల పార్ట్ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, పార్టీ నాయకులు కంచర్ల కృష్ణ,సాయిన సత్యనారాయణ,వరాటి బాలు,అంబటి మల్లేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్,మాజీ కౌన్సిలర్ మిర్యాల ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోస పాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్ సూర్య ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

## తాడిచర్లలో ఉచిత గుండె వైద్య శిబిరం



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తాడిచర్లలో శుక్రవారం జంగారెడ్డిగూడెం పివీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పాతూరి వెంకట రామ చౌదరి నిర్వహణ, తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి బాబు ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న 70 మంది రోగులకు ఉచితంగా ఈసీజీ, ఎకో పరీక్షలు, షుగర్, బీపీ టెస్ట్‌లు చేశారు. రోగులకు డాక్టర్ గోపిరెడ్డి గుండె జబ్బులు రాకుండా తగు జాగ్రత్తలు చెప్పడంతో పాటు గుండెనొప్పి వచ్చినపుడు సత్వరమే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి బాబు, మండల టిడిపి నాయకుడు కిలారు సత్యనారాయణ, తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి రాయపాటి పద్మ శేఖర్ తదితరులు తోపాటు పివిఆర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మధుమేహం నివారణ పై అవగాహన



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో లంకల కోడేరు హైస్కూల్. శివదేవుని చిక్కాల హై స్కూలు ,ఇతర హైస్కూల్లో ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.నవ్య జీవన్ మాట్లాడుతూ మనం తీసుకున్న ఆహారంలో చక్కర ఇన్సులిన్ అనే హార్మోన్ ద్వారా శక్తిగా మారుతుంది. ఇన్సులిన్ స్రవించడంలో లోపం వలన గాని. అది పనిచేయడంలో లోపం వలనగాని రక్తంలో చక్కర శాతం పెరుగుతుంది దీనినే మధుమేహ వ్యాధి అని అంటారు.ఇలా రక్త శాతం పెరిగిన వారికి అధిక దాహము.తరచుగా మూత్ర విసర్జన జరుగుట. ఆకలి మందగించుట. బరువు తగ్గుట. గాయం త్వరగా తగ్గకపోవుట తదితరు లక్షణాలు ఉండును. దీని నివారణకు రక్త పరీక్షలు చేసుకుని అధిక చక్కెర శాతం ఉంటే మందులు వాడుచూ వ్యాయామం చేయుచు. యోగా చేయుచు.ఆహార నియమాలు పాటిస్తూ. తగిన జాగ్రత్తలు తీసుకుంటే చక్కెర వ్యాధి అదుపులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.దినేష్. ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్.పొట్ల రాము. సొసైటీ అధ్యక్షులు వడ్డేసోమశేఖర్. ఉపాధ్యాయులు. ఉపాధ్యాయినీలు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. సూపర్ వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. ఎంఎల్‌హెచ్‌పిలు. ఏఎన్‌ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'మన డబ్బులు - మన లెక్కలు యాప్‌తో లావాదేవీలు సరళతరం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** 'మన డబ్బులు మన లెక్కలు' యాప్‌తో స్వయం సహాయ సంఘాల సభ్యుల లావాదేవీలు సరళతరం కానున్నాయని వడలి గ్రామంలో గౌడ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న టీడీపీ మండల కార్యదర్శి ఉప్పలపాటి చంటి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎం పుష్పవతి మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు గురించి గ్రూప్ సభ్యులు అందరూ అవగాహన పెంచుకుని చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వారు మన డబ్బులు మన లెక్కలు ద్వారా వారి లావాదేవీలు అన్ని క్రింద స్థాయి గ్రూపు సభ్యులకు తెలియాలి అని మన డబ్బులు - మన లెక్కలు యాప్ ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ టీడీపీ అధ్యక్షుడు మేకా శివయ్య,మాజీ సర్పంచ్ అంగర వర ప్రసాద్,గ్రామ టీడీపీ సెక్రటరీ బొర్రా త్రిమూర్తులు ,డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు .

## ఎస్వికెపిలో డాక్టర్ గురజాడ ప్రసంగం



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** యువతలో పెరుగుతున్న నైతిక విలువల లోపం, జీవన శైలిలో కనిపిస్తున్న మార్పులు, సమాజంపై వాటి ప్రభావం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించేందుకు పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా శనివారం నేడు ఉదయం 11 గంటలకు కళాశాల ఆవరణలో ప్రముఖ వక్త, అనంతపురం కేంద్రీయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గరికిపాటి గురజాడ ద్వారా 'నైతిక విలువలు - నేటి యువతలో అవసరం' అనే అంశంపై ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్య నారాయణ తెలిపారు. విద్యార్థుల్లో బాధ్యత, ఆచార వ్యవహారాలు, వ్యక్తిత్వ వికాసం, సాంఘిక చైతన్యం పెంపొందడానికి ఇలాంటి ఉపన్యాసాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై ప్రయోజనం పొందాలంటూ ప్రిన్సిపాల్ సూచించారు.

## విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన ఉండాలి




**చింతలపూడి,మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ పిల్లలు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థితికి చేరాలన్నారు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవడం వల్ల జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు చదువుతున్న స్కూల్‌కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నేటి బాలలే రేపటి పౌరులుగా బావి భారత తరాలకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్పిఓ టి సత్యవతి చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతి కుమార్ స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ న్యాయవాదులు ఉమర్ ఫారూఖ్ కేకే దుర్గాభవాని సోషల్ వర్కర్ ఎండి అక్బర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ - భావ్ నగర్ రైలుకి ఏలూరులో హాల్టు

– రైల్వే డీఆర్ఎంకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లేఖ



**ఏలూరు/ఢిల్లీ ,మేజర్ న్యూస్ :** ఏలూరు నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని కాకినాడ-భావ్‌నగర్ ట్రైనుకి (రైలునంబర్ 12755/ 12756) ఏలూరు స్టేషన్‌లో హాల్ట్ ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్‌కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లేఖరాశారు.ఏలూరు నుంచినారత్,షోలామార్‌లకుఎక్కువగా ప్రయాణించే వ్యాపార వర్గాలతో పాటు,అహ్మదా బాద్, చుట్టుపక్కల ఉన్న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలకు ఉన్నత చదువుల కోసం ఏలూరు నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరచుగా ప్రయాణిస్తుంటారని, ముఖ్యంగా ఈ ప్రాంత భక్తులు స్వామినారాయణ మందిర్, తక్తేశ్వర్ ఆలయం, ఇస్కాన్, ద్వారకాధీష్ ఆలయం,బెట్ ద్వారకా ఆలయం మొదలైన యాత్రా స్థలాలను సందర్శించు కుంటుండటంతో నిరంతరం డిమాండ్ ఉందనే విషయాన్ని రైల్వే శాఖ దృష్టికి తీసుకువచ్చారు. కాకినాడ-భావ్‌నగర్ మధ్య వారానికోసారి నడిచే ఈ ట్రైనుకి రాజమండ్రి తర్వాత విజయవాడ వరకూ హాల్ట్ లేకపోవడం ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందని చెబుతూ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ మేనేజర్ కు రాసిన లేఖలో వివరించిన ఎంపీ, ఏలూరులో హాల్టు ఏర్పాటును పరిశీలించాల్సిందిగా కోరారు.

– స్పందించిన డీఆర్ఎం -ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాసిన లేఖకు రైల్వే అధికారులు స్పందించారు. కాకినాడ – భావ్‌నగర్ ట్రైనుకి ఏలూరులో హాల్టు ఇచ్చే విషయంపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెబుతూ ఎంపీకి రాసిన ప్రత్యుత్తరంలో విజయవాడ అడిషనల్ డీఆర్ఎం ఎడ్విన్ సమాధానమిచ్చారు.


# జ్ఞాన వికాసానికి,సామాజిక చైతన్యానికి పుస్తక పఠనం అవసరం



– శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** జ్ఞాన వికాసానికి, సామాజిక చైతన్యానికి నిరంతర పుస్తక పఠనం అవసరమని, దీనికి గ్రంథాలయాలు తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నాయని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను,పూళ్ళ కేంద్రాలకు చెందిన తెలుగు జ్ఞాన విజ్ఞాన సమాచార కేంద్రాలలో (శాఖ గ్రంథాలయాలు, లైబ్రరీ) శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆయా గ్రంథపాలకులు శ్రీనివాస రావు,నాగమణి, అమర్నాథ్. ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాలతోపాటు, బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి భీమడోలు శాఖ గ్రంథాలయ. అభివృద్ధి కమిటీ చైర్మన్ టి.వి. ఉమామహేశ్వరరావు, సామాజిక కార్యకర్త మండే సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శతక పద్యాల పోటీలు, వందేమాతరం గీతాలాపన పోటీలను గ్రంథ పాఠకులు నిర్వహించారు. విజేతలకు శాసనసభ్యులు గ్రంథాలయం తరుపున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో సైతం పుస్తక పఠనం తన ప్రాముఖ్యతను కోల్పోలేదని అన్నారు. దీనికి గ్రంథాలయాలు అందజేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు,కూటమి నాయకులు శేషగిరి, కరణం పెద్దిరాజు, పత్తి మదన్, పుల్లయ్య నాయుడు, కె.ప్రసాద్, సత్య సాయి, ఆదిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

# గ్రంథాలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం





– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక గ్రంథాలయ నూతన కమిటీని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం జరిగింది. గ్రంథాలయ చైర్మన్‌గా కొప్పాక శ్రీనివాసరావు డైరెక్టర్లుగా ఇనుముల వెంకట పాపారావు ధోసూరి సుబ్బారావు చింతల శ్రీను గుళ్ళపూడి కామరాజు గంగిరెడ్ల దుర్గ ముత్యాల వెంకటలక్ష్మి గాయత్రి ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది గ్రేడ్ 3 గ్రంథాలయంలో ఉందని, గ్రేడ్ వన్ గా మార్చే స్థితి ప్రస్తుతం జనాభాను బట్టి ఉందని,అలాగే ఈ ప్రాంతం ఎస్సీ ఎస్టీ విద్యార్థి విద్యార్థులు ఎక్కువగా కాంపిటీటివ్ పరీక్షలకు గాని పీజీ కోర్సులకు కాని ఈ గ్రంథాలయం మీద ఆధారపడి నేర్చుకుంటున్నారని,కాబట్టి జంగారెడ్డిగూడెం నుంచి గత సంవత్సరం 50 లక్షల రూపాయల నిధి పన్నుల రూపంలో జిల్లా గ్రంథానికి వెళ్లిందని, గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి ద్వారా స్థానిక ఎమ్మెల్యేకి ఈ విషయాలు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రంథాలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,తప్పకుండా తాను గ్రేడ్ వన్ గ్రంథాలయంగా మార్పు చెందటానికి సహకరిస్తానని,కాలేజీలోకి ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులను గ్రంథాలయాలకు వచ్చేటట్లుగా ప్రచారం కల్పించాలని కోరారు.బిజెపి నాయకులు,తెలుగుదేశం నాయకులు మంచి సమర్థుడైన కొప్పాక శ్రీనివాసరావుకు గంథాయ చైర్మన్ ఇవ్వటం వల్ల పనితీరు మెరుగుపడుతుందని ఆశిస్తున్నామని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కృష్ణ కిషోర్,బిజెపి పట్టణ అధ్యక్షులు తాతికొండ సుధాకర్,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాసు,పి.వి.రామలక్ష్మి,సీనియర్ నాయకులు అర్జుల మురళి, క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు, పెనుమర్తి రాంకుమార్, రావూరి కృష్ణ, అగ్రికల్చర్ మార్కెట్ వైస్ చైర్మన్ మర్నెట్టి సత్యనారాయణ,లైబ్రేరియన్ దుర్గారావు పాల్గొన్నారు.

# చింతలపూడి నియోజకవర్గంలో అన్ని రోడ్లు నిర్మాణం

– ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపడుతోందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాలను అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులతో పార్క్ లో సరదాగా గడిపిన విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సర్ ఆర్థర్ కాటన్ పార్క్, మొగల్తూరులో చిరంజీవి గ్రంథాలయం దగ్గర నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ దినోత్సవ వారోత్సవాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బొమ్మిడి నాయకర్ , గ్రంథా లయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమైన జ్ఞాన కేంద్రాలు అని పేర్కొన్నారు. పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు అందరూ పుస్తకాల పఠనాన్ని అలవర్చుకుని గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.పిల్లలతో కాసేపు పార్క్‌లో స్నేహ పూర్వకంగా గడిపి వారి ఉత్సాహాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ పుష్పరాజం స్థానిక ప్రజాప్రతినిధులు, జక్కం బాబ్జి, మైల వసంతరావు ,వలవల నాని వాతాడి కనకరాజు, నిప్పులేటి తారకరామారావు, సిరిగినీడి రాజ్యలక్ష్మి , పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, కొప్పడ కృష్ణవేణి, తోట అరుణ, బొమ్మిడి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక లెప్రసీ హాస్పిటల్ విద్యార్థినులకు వనితాక్లబ్ సభ్యులు పుప్పాల ఉషాకమల, రంగినీడి భరణి ఆర్థిక సహకారంతో శుక్రవారం సైకిళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ దాతలను అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. బాలలు ఆరోగ్యం మీద శ్రద్ధవహించి మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని అలవరచు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు వనితాక్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత, కార్యదర్శి రంగినీడి భరణి, కోశాధికారి సలాది మణికర్ణిక, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల , సహకార్యదర్శి గంటా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణంలోనిప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవములను శుక్రవారంప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ అంజయ్య పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకునిబాలల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ పుష్పరాజ్యం జ్యోతి ప్రజ్వలన చేసారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మీరు బాగా చదువుకోవాలి మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి మీరు అనుకున్న గోల్ రీచ్ అవ్వాలి లైబ్రరీలో పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు.

ఉత్తమ గ్రంథాలయాధికారిగా అవార్డు పొందిన గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె జె ఎస్ ఎల్ కుమారీని అభినందించారు. నిర్మాణంలో ఉన్న గ్రంథాలయం పనులు ప్రారంభించడానికి కృషి చేస్తాను అన్నారు. ఎంఈఓ పుష్పరాజ్యం మాట్లాడుతూ గ్రంథాలయం సందర్శించి పుస్తకాలు పత్రికలు ఎన్ని ఉన్నాయో లెక్క పెట్టండి చూడండి ఇష్టంగా చదవండి అని పిలుపునిచ్చారు. తదనంతరం చిత్రలేఖనం పోటీని డాక్టర్ రాజ్యలక్ష్మి పుప్పల ఉషా,సిహెచ్ లక్ష్మి,యూకే వనిత క్లబ్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యాసంస్థలు కస్తూరిబా స్కూల్ హెచ్ఎం నల్లం రాజు, వివిధ మున్సిపల్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు, కళ్యాణి స్కూల్ విద్యార్థులు,సెంటాన్స్, సన్షైన్ రెసిడెన్షియల్ విద్యార్థులు ఉపాధ్యాయులు 29 వవార్డ్ కౌన్సిల ర్ సిర్రకాంతమ్మ,లయన్స్ క్లబ్ నలినీ దేవి,బాబు రావు, సలాది రామారావు, అనసూయ, పొన్నాడ సుబ్రహ్మణ్యం, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆత్మూరి రమ,ట్రెజరర్ సమతా కెనడి, భట్టిప్రోలు సత్యనారాయణ, సుధీర్ మోహన్,సూర్యం బాబు,డాక్టర్ ఆరేటి అమ్మాజీ,జీవన్,ఎస్సై జయలక్ష్మి, కానిస్టేబుల్స్, బొమ్మిడి కృష్ణమూర్తి, సూర్యనారాయణ ,దుర్గ గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు. శనివారం గ్రంథాలయము నందు పుస్తక ప్రదర్శన,మాదక ద్రవాలపై అవగాహన, వ్యాసరచన పోటీ,పత్రిక పఠన ముపోటీలు జరుగుతాయని పిల్లలందరూ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి కోరారు.

## అంగనవాడీ సెంటర్లను బలోపేతం చేయాలి : సిఐటియు



పెనుగొండ,మేజర్ న్యూస్: అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలని కోరుచూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) డిమాండ్ చేసింది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని కారణం చూపి అంగన్వాడి సెంటర్లను విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తక్షణం ఆపాలని సిఐటియు డిమాండ్ చేసింది.శుక్రవారం లబ్ధిదారులతో కలిసి అంగన్వాడీ లు పెనుగొండలోని అన్ని గ్రామ సచివాలయాలలో ఈ మేరకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్య ఎక్కడ ఉందో పరిశీలించకుండానే అంగన్వాడి కేంద్రాలను విలీనం చేపట్టాలనే ప్రయత్నం అంగన్వాడీ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లాగే అంగన్వాడి కేంద్రాలకు 'తల్లికి వందనం' అమలు చేయాలని,మెనూ క్వాంటిటీని పెంచాలని, పిల్లలకు యూనిఫామ్,టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండే పిల్లలకు స్నాక్స్ బిస్కెట్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు కానూరు తులసి, కేయూ ఎం భవాని, ఏ విజయ, ఎన్ కృష్ణవేణి, ఎల్ ఉషశ్రీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి

**– టిడిపి నగర బీసీ సెల్ అధ్యక్షులు మనోహర్**



**ఏలూరు,మేజర్న్యూస్** : వెనుకబడిన తరగతుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులు తంగేటి మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి బీసీ సెల్ నగర అధ్యక్షులుగా తంగేటి మనోహర్ పదవీ బాధ్యతలు స్వీకరి ంచారు. అనంతరం మనోహర్ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు బీసీలు వెన్నుముఖగా ఉన్నారని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని బీసీల ఐక్యత,అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

తనకు తోడుగా ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల పక్షాన కూటమి ప్రభుత్వం

## ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్



**నరసాపురం,మేజర్న్యూస్** : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ శాసన మండలి చైర్మన్,రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ.షరీఫ్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ఉంటుందని,అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు పెమ్మాడి శ్రీదేవి,అధికారి అనంత రామారావు, సంధి నరసింహారావు, నల్లూరి సూర్య నారాయణ, గుత్తుల రాధాకృష్ణ, ఎండీ. మౌలాలి ఖాన్, నాగిడి రాంబాబు, కొల్లాటి శ్రీను, తామరపు వెంకటేశ్వర్లు, కాగిత వెంకటేశ్వరరావు, సోమరాజు శ్రీను,లక్కు శ్రీను, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, మన్నే బాలకృష్ణ, నట్రా నరేష్ బుంగ రమేష్, దాసరి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ' యూస్ మీ పోలీస్ ' అనే భావనతో ఆకట్టుకున్న చిన్నారి లాస్య




**ఏలూరు,మేజర్ న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా 'యూస్ మీ పోలీస్' అనే భావన కల్పిస్తూ అశోక్ నగర్లోని భాష్యం స్కూల్లో మహిళల,చిన్నారుల రక్షణ గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరికి అత్యవసరమైన నంబర్లు తెలియపరచడం జరిగింది.ఐదవ తరగతి చదువుతున్న పి.యోగిత నాగ లాస్య అనే విద్యార్థి ముఖ్యమైన నంబర్లు ఉన్న పోలీస్ డ్రెస్ ధరించి అందరినీ ఆకట్టుకున్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



**ద్వారకాతిరుమల ,మేజర్ న్యూస్:** స్థానిక శాఖా గ్రంధాలయం నందు శుక్రవారం ఉదయం ఉదయం 9 గంటలకు 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ కె.స్వర్ణలత రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజవాలను చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు కు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతీ ఒక్కరూ కూడా పుస్తక పఠనం ను అలవర్చుకోవాలి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ టి.వెంకటలక్ష్మి మరియు గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్.రామకృష్ణ, సహాయకురాలు బట్టు మణి, విద్యార్థులు,పాఠకులు, పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరంలో మధుమేహ పరీక్షలు




**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్, బయో టెక్నాలజీ విభాగం సామాజిక సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించారు.గత కొన్ని రోజులుగా వేములదీవి గ్రామంలో జరుగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఈ మధుమేహ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ, 'ప్రపంచంలో అనేక వ్యాధుల జాబితాలో మధుమేహ (డయాబెటిస్) వ్యాధి తొమ్మిదవ స్థానంలో ఉందనీ, మానవ రక్తంలో అధిక మోతాదులో చక్కెర నేరుగా కలవడంవల్ల రోగనిరోధక వ్యవస్థ దెబ్బతినడం జరుగుతుందనీ,ఈ వ్యాధి అరికాళ్లు, కంటి నరాలు, గుండె ,మూత్ర పిండాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనీ, ఈ వ్యాధి నియంత్రణకు కావలసిన కృత్రిమ ఇన్సులిన్ను 1922లో కెనడా దేశానికి చెందిన ఫ్రెడరిక్ బాంటింగ్ అనే వైద్య శాస్త్రవేత్త కనుగొన్నారన్నారు. 1991లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆయన పుట్టిన రోజును ప్రపంచ మధుమేహ దినోత్సవంగా ప్రకటించిందనీ తెలిపారు.ప్రతి ఒక్కరూ తగినంత వ్యాయామం చేస్తూ, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం మొదలగు నియమాలు పాటిస్తే మధుమేహం మన దరి చేరదని ' తెలియచేశారు. తరువాత గ్రామస్తులకు మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామ కృష్ణ,సామాజిక సేవా విభాగ సమన్వయకర్త బి.ప్రసాద్, బయో టెక్నాలజీ విభాగాధిపతి జి. శ్యాంబాబు,ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధికారులు చింతా సోమేశ్వరి, ఎస్. యాకోబు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పై అవగాహన సదస్సు




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని తిమ్మాపురం జడ్పీహెచ్ ఎస్‌లో బాలల హక్కుల వారోత్సవాలు బాలల దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ విభాగం ఆధ్వర్యంలో తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'బాలల హక్కులు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథుల ఉపన్యాసం ఈ కార్యక్రమానికి జంగారెడ్డి గూడెం ప్రాజెక్ట్ సీడీపీవో పి.బ్యూలా ముఖ్య అతిథిగా విచ్చేసి బాలల హక్కులపై స్ఫూర్తిదాయక మైన ప్రసంగం చేశారు. జిల్లా ఐసీపీఎస్ అధికారి రాజేష్ మాట్లాడుతూ, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి, అవస రంలో ఉన్న పిల్లలను రక్షించడంలో దాని ఉపయోగం గురించి వివరాలు తెలియజేశారు. బాల్య వివాహాల నివారణపై వివరణ ఐసీడీఎస్ సూపర్ వైజర్ మేరీ బాల్య వివాహాలను నివారించడం గురించి వివరించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం జీఎంఎస్‌కె పోక్సో చట్టం గురించి సమాచారాన్ని అందించారు.జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్య నారాయణ బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలకు శు భాకాంక్షలు తెలిపారు.

భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులుఈ అవగాహన కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఎం.లక్ష్మీరాజ్యం,కె.మణి, మండల్‌లెవెల్ అంగన్ వాడీ కార్యకర్తలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలల హక్కులు, రక్షణ చట్టాలపై వారు అవగాహన పెంచుకున్నారు.

## కామవరపుకోటలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కామవరపుకోట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమ య్యాయి. ముందుగా భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కొండూరు రామకృష్ణ,కోశాధికారి టీవీఎస్ రాజు, మాస్టర్ అరుణ్ కుమార్, సత్యనారాయణ, ప్రసాద్, టీచర్ సుకన్య, గ్రంథాలయ చైర్మన్ షేక్ ఇబ్రహీం గ్రంథాలయ ఆవశ్యకత గురించి, పిల్లలకు పుస్తక పఠనం వల్ల వచ్చే విజ్ఞానం గురించి వివరించారు.

## సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రైతులకు సహకార సంఘాల ద్వారా అందిస్తున్న ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిల్లపూడి పిఎసిసి సొసైటీ అధ్యక్షులు కామిశెట్టి రంగారావు చెప్పారు. సహకార సంఘాల వారోత్సవాలు ప్రారంభం సందర్భంగా శుక్రవారం సొసైటీ ఆవరణలో సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. సహకార సంఘాల పటిష్టత గురించి ఆయన మాట్లాడారు. ఇంకా త్రిసభ్య కమిటీ సభ్యులు దిడ్ల నందియ్య, బొబ్బనపల్లి రంగారావు, కార్యదర్శి ఆకుల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కె.కె లంకలో వైసిపి నేతలచే సంతకాలు సేకరణ



**యలమంచిలి,మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాల లను ప్రభుత్వం పిపిపి పద్ధతి ద్వారా అమలు చేసే కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కనకాయలంక గ్రామంలో శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల కొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హాజరయ్యారు. అనంతరం గ్రామ కమి టీలు మండల కమిటీలు పార్టీ సంస్థాగతంగా బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉచ్చు ల స్టాలిన్ బాబు, మండల పరిషత్ అధ్యక్షులు ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు,సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు, గుడాల సురేష్ గ్రామ అధ్యక్షులు మండల యూత్ అధ్య క్షులు పులి సుబ్రమణ్యం,బొందాడ బాపూజీ,వలవల ప్రసా ద్ సిహెచ్ గణపతి ,దిద్దే ప్రభాకర్ రావు, లంక కిషోర్ కొప్పాడి నాగేశ్వరరావు ఎన్నా బత్తుల సుధీర్, గెద్దాడ లక్ష్మీ ప్రసాద్,వలవాల నరసింహమూర్తి, కొప్పాడ రమేష్ గుడిసె శ్రీనివాసరావు, కారుపల్లి శ్రీను మర్లపూడి రాజా సింధూరపు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని అది పుస్తక పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యమని అందుకే నేటి విద్యార్థులు గ్రంథాలయా లను సద్వినియోగం చేసుకోవాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్దన రావు పిలుపునిచ్చారు. భారత దేశ తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. శు క్రవారం జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయం వద్ద 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు.తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి రాచన్నగూడెం హిందీ ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి గణిత ఉపాధ్యాయురాలు టి.లక్ష్మీ పుష్ప మాలలు వేసి నివాళులు అర్పించారు.కాలేజీ విద్యార్థులు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి శాఖ గ్రంథాలయ అధికారి ఎస్ రామలక్ష్మి కామయ్య పాలెం గ్రంథాలయ వాలంటీర్ మంచినీళ్ల శ్రీనివాసు, ఉపాధ్యాయులు టి.వెంకటేశ్వరరావు, టి.లక్ష్మి పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని య ర్రం శెట్టి వారి పాలెం లో శ్రీ కోదండ రామాలయం పునర్నిర్మాణం శిలా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా శుక్రవారం స్వామివారికి పాలతో పాలాభిషేకం చేశారు. గోదావరి దగ్గర నుండి స్త్రీలు ఊరేగింపుగా గ్రామస్తులు పెద్ద ఎత్తున గోదావరి అభిషేకము గ్రామోత్సవం ఊరేగింపు నిర్వహించారు. జైశ్రీరామ్ అంటూ ఉత్సాహంగా స్త్రీలు నినాదాలు చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఎర్రం శెట్టి బాబులు, కోనప రెడ్డి రాంపండు, కోనప రెడ్డి స్వామి, ఎర్రం శెట్టి వాసు,హరి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయులు



**పాలకోడేరు మేజర్ న్యూస్:** పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కునాధ రాజు మురళీకృష్ణం రాజు గ్రామ సర్పంచ్ ఇంజేటి మరియమ్మ శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచుతాయని చదువుకునే ప్రతీ విద్యార్థి గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివినట్ల యితే ఎంతో విజ్ఞానాన్ని పొందుతారని అన్నారు. ఎమ్ ఇ వో నాగరాజు మాట్లాడుతు గ్రంథాలయాల ద్వారానే ఎంతో మంది విజ్ఞాన వంతులయ్యారని అన్నారు.అనంతరం భారత దేశం మొట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి జ్యోతి ప్రద్వీలన చేసి పూల మాలలు వేసి ఘణంగా నివాళలు అర్పించారు.ఈ కార్యక్రమంలో కవి రచయిత తెన్నేటి మాస్టారు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మహేష్ బాబు పాలకోడేరు టిడిపి గ్రామ అధ్యక్షులు గుత్తుల ఏడుకొండలు గ్రామ కార్యదర్శి బంగారు గోపి పాలకోడేరు గ్రంథపాలకుడు జె వి కృష్ణమూర్తి విద్యార్ధిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 29వ వార్డులో కౌన్సిలర్ అయినాల వెంకట్ రమణమూర్తి వార్డు అధ్యక్షులు వన్నె పు ఆదినారాయణ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరే కిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధ రావు,ఉభయగోదావరి జిల్లా బూత్ కమిటీ కో-ఆర్డినేటర్ బివిఆర్ చౌదరి,జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీను ,జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు చింత అనిల్ కుమార్ గౌడ్,పట్టణ అధ్యక్షులు పంతగాని వెంకన్న,కర్పూరం గవరయ్య గుప్త, కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య ,ఎల్విఆర్ ,ఉగ్రం దుర్గాప్రసాద్ ,నెకూరి కిషోర్ ,సంకు సురేష్ ,కో- ఆప్షన్ సభ్యులు వెంప ఐజి ,మండల అధ్యక్షులు గంజి వినోద్ ,చింతలపూడి బూత్ కమిటీ అధ్యక్షులు అమ్మ నిలయం శామ్ జీడిగంటి రామారావు వైసిపి నాయకులు బత్తిని చిన్న గెద్దాడ శ్రీను చిప్పాడ వెంకన్న ప్రచార విభాగ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి షేక్ రఫీ కళ్యాణ వర్మ ఆదివిరా వెంకట్రావు పాల్గొన్నారు. 29వ వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమంలో సంతకాలు చేశారు.

# వైఎంహెచ్ఏ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం





**ఏలూరు,మేజర్ న్యూస్** : హిందూ యువజన సంఘం (వైఎంహెచ్ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం వై.ఎం.హెచ్.ఏ హాలులో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ 'వందేమాతరం' గీతం 150 సంవత్సరాల ఉత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వందేమాతరం గేయం బృందాలాపన లో 200 మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 'కళారత్న' కుమారి పార్వతీరామచంద్రన్ బృందం' 'నాట్యాచార్య' గండికోట రాజేష్ బృందం' 'నాట్యాచార్య' దువ్వి హేమసుందర్ బృందం' వార్లచే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం జరిగిన వందేమాతరం పూర్తి గీతాలాపన నిర్వహణ సాయిగణేష్ చారి (మ్యూజిక్ రేడియో, టీవీ ఆర్టిస్ట్) గాయనీ,గాయకులు బి.కె. బిందు, వై.అర్జునరావు, పి.నవీన ఎం శ్రీవల్లి,రాజేష్ శ్రావ్యంగా ఆలపించిన దేశభక్తి, వందేమాతరం పూర్తి గీతం అద్భుతంగా కొనసాగింది. అనంతరం కళా రంగంలో విశేష కృషి చేస్తున్న కళాకారులకు పురస్కారం ప్రదానోత్సవం కీ.శే. జవ్వాజి పాండురంగారావు పురస్కారం ,బి.కె. బిందు, కె.వి.ఎస్. ట్రస్టు ప్రతిభా పురస్కారం .కిళాంబి పూర్ణశ్రీ, జవ్వాజి మోహన్ విఠల్ పురస్కారం తాళాబత్తుల రాము (హార్మోనిస్టు) సిహెచ్. లలితకుమారి (పౌరాణిక నటీమణి) యర్రా సోమలింగేశ్వరరావు పురస్కారం కడుపు భాస్కరరావు (సాంఘిక నటుడు) డా.గుడిపాటి లలితాశర్మ పురస్కారం బలివాడ లక్ష్మీతులసి (సీనియర్ కళాకారిణి) యిరదల ముద్దుకృష్ణ పురస్కారం నల్లమిల్లి నీలిమ (మేకప్ ఆర్టిస్ట్) వార్లను అతిథులుచే శాలువా, మెమొంటో నగదు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. జరిగినది ఉదయం జరిగిన వివిధ పోటీల్లో కానాల మురళీకృష్ణచే విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. నెహ్రూ యువకేంద్ర, ఏలూరు వారిచే ప్రశంసాపత్రాల బహుకరణ జరిగింది.

ఈ కార్యక్రమాలలో వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యర్రా సోమలింగేశ్వర రావు కెవి సత్యనారాయణ కార్యనిర్వాహక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యిరదల ముద్దుకృష్ణ, మజ్జి సూర్యకాంతరావు, గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ లునాని,జవ్వాజి మోహన విఠల్, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్, ఉపాధ్యక్షుడు ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు ఎల్ వెంకటేశ్వర రావు (ఎల్వీఆర్), సహాయ కార్యదర్శి బొప్పన వెంకట రాజా సభ్యులు ఎంవి రవీంద్ర,కొమ్మన కొండబాబు రేవూరి శివశంకర్ వరప్రసాద్, డాక్టర్ లంక వెంకటేశ్వర్లు,పెదపాటి రామకృష్ణ,పరిమి సావిత్రి,యిరదల పద్మ ప్రభావతి, కే సాంబశివరావు, గుడిమెట్ల సత్యదేవ్ గుడిమెట్ల అచ్యుత, పుల్లాబోట్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం



### – స్కూల్, కాలేజీ బస్సుల ఫిట్‌నెస్ పై స్పెషల్ డ్రైవ్

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరులో స్కూల్, కాలేజీ బస్సుల ఫిట్‌నెస్ పై సంయుక్త తనిఖీ బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ బృందం స్కూల్, కాలేజీ బస్సుల డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, విద్యార్థుల భద్రతపై ముఖ్య సూచనలు, సలహాలు ఆదేశాలు జారీ చేశారు. కోటేశ్వరరావు, ఏలూరు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్, లక్ష్మణరావు,ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, జి.ప్రసాదరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, జి.స్వామి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, డి.ప్రజ్ఞ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బస్సు డ్రైవర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

బస్సులు తప్పనిసరిగా సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. టైర్లు, బ్రేకులు, హెడ్‌లైట్లు, విండ్‌షీల్డ్ వైపర్‌లు వంటివి ఎప్పటికప్పుడు తనిఖీ చేయించుకోవాలి.ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ (ఫస్ట్ ఎయిడ్ బాక్స్), పనిచేసే స్థితిలో ఉన్న అగ్నిమాపక పరికరం అత్యవసర ద్వారం (ఎమర్జెన్సీ ఎగ్జిట్) తప్పనిసరిగా ఉండాలి. విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు నిర్ణీత వేగాన్ని మించకూడదు. ముఖ్యంగా పాఠశాలలు, రద్దీ ప్రాంతాల వద్ద మరింత నెమ్మదిగా వెళ్లాలి. డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు (రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పర్మిట్) సరిగా ఉండాలన్నారు.

# రైతుల సంక్షేమమే సొసైటీ ధ్యేయం - రూ.1.40లక్షలు రుణాలు పంపిణీ



**పెదవేగి,మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని పెదవేగి సొసైటీ చైర్పర్సన్ తాతా.సత్యనారాయణ అన్నారు. రైతుల పెట్టుబడి అవసరాలకు సంబంధించి రైతు నేస్తం పదకంలో రూ.120కోట్లు, పంట రుణాలు రూ.20లక్షలను సొసైటీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్పర్సన్ సత్యనారాయణ. రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ ప్రారంభం సమయంలో అవసరమైన పెట్టుబడి కోసం రైతులు గతంలో అధిక వడ్డీలకు అప్పులు చేసేవారన్నారు.

పండించిన పంటలో చాలా భాగం వడ్డీలు చెల్లించడానికే సరిపోయేదని, దీన్ని గమనించిన ప్రభుత్వం అధిక వడ్డీలనుంచి రైతులను విముక్తి చేయడానికి సొసైటీలద్వారా రుణాలను అందించే ఏర్పాటు చేసిందని చెప్పారు.ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచనలతో సొసైటీలో రైతులకు అన్ని విదాల సాయం అందిస్తున్నామని.

రుణాల పంపిణీ తోపాటు పంటలకు అవసరమైన అన్నిరకాల ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

రైతులు చెల్లించాల్సిన బకాయిలు రూ.9.50కోట్లు ఉండగా నెలరోజుల వ్యవధిలో రూ.4కోట్ల వరకు వసూలు అయ్యాయని, మిగిలిన రైతులుకూడా బకాయి చెల్లించి.కొత్త రుణాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పోతురాజు రాటాలు, కార్యదర్శి ఆర్ఎస్వీ, ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : స్థానిక వ్యవసాయం మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఏఎంసీ చైర్మన్ చిదరాల దుర్గా పార్వతి వైస్ చైర్మన్ మారిశెట్టి సత్యనారాయణ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ మార్కెట్ డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు..

# పంట నమోదును పరిశీలించిన వ్యవసాయ అధికారి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్** : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతు సేవా కేంద్ర సిబ్బందిచే పంట నమోదు చేయబడిన రైతుల వివరాలు సోషల్ అడిట్, గ్రామసభలు నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి అడబాల జోషిలా తెలిపారు. శుక్రవారం పలు గ్రామాల్లోని పంట నమోదును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదులో తమ వివరాలు ఉన్నవి లేనివి చూసుకొని ఎమైన అభ్యంతరాలు ఉన్నచో సరిచేసుకోవలసిందిగా సూచించారు.

## పిల్లలే దేశానికి నిజమైన బలం,భవిష్యత్తు అని భావించిన నెహ్రూ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జీవీ ఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయిన రాయపూడి భవానీ ప్రసాద్ అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవాన్ని కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంగినీడివెంకట రంగారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 నుంచి జరుపుతున్నారునీ. పిల్లల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు గుర్తుగా దీనిని నిర్వహిస్తున్నారు.పిల్లలే దేశానికి నిజమైన బలం, భవిష్యత్తు అని నెహ్రూ భావించారని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు. బిస్కెట్లు పంపిణీ చేశారు. బడి తోటలో పండిన అరటి పండ్లను శుభదిన్ భోజనంలో వడ్డించారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. రోజా.లీలా కుమారి తదితరులు పాల్గొన్నారు,

## పెదవేగిలో గ్రంథాలయ వారోత్సవాలు





**పెదవేగి,మేజర్ న్యూస్** :శాఖ గ్రంథాలయం పెదవేగి నందు 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాన్ని పురస్కరించుకుని గ్రంథాలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సొసైటీ అధ్యక్షుడు తాత సత్యనారాయణ అధ్యక్షతన జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో,గ్రామ పెద్దలు కంచన మోహన్ రావు,యువజన నాయకులు తాత యశ్వంత్ కుమార్,గ్రామ పెద్దలు,పాఠకులు,విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు







**– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ,ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాల వంటివని అన్నారు. విజ్ఞానాన్ని పెంచే జ్ఞాన గనులు పుస్తకాలని అభివర్ణించారు. ఎమ్మెల్యే బడేటి చంట మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని విద్యార్థులు అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.అప్పుడే విద్యావంతులు విజ్ఞానవంతులైన పౌరులుగా ఎదుగుతారని ఆయన సూచించారు. అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ భవనాన్ని నిర్మించేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే చంటి హామీ ఇచ్చారు.తొలుత కళారత్న పార్వతీ రామచంద్రన్ శిష్యబృందం చేసిన నృత్యప్రదర్శన ఆకట్టుకుంది.అనంతరం జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీని,ఎమ్మెల్యే బడేటి చంటిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.విజయ్ కుమార్,వయోజన విద్య ఉప సంచాలకులు జి.సిహెచ్ ప్రభాకర్,కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, సీనియర్ అసిస్టెంట్ ఎల్. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో ఎమ్మెల్యే కామినేని సుడిగాలి పర్యటన





**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** పలు అభివృద్ధి , ప్రారంభోత్సవాలతో పాటు గ్రంథాలయం వారోత్సవాలు , ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిచి దేవస్థానం షష్టి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ నిర్వహించారు. ముదినేపల్లి మండలం సింగరాయపాలెం చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని దేవాలయ షష్టి ఉత్సవాలు ఈనెల 26 నుండి నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే డాక్టర్ కామినేని ఆలయ కళ్యాణ మండపంలో రెవెన్యూ , పోలీస్ , పంచాయతీరాజ్ శాఖ , వైద్య , విద్యుత్ , అగ్నిమాపక శాఖ , ఆలయ సిబ్బందితో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ఈ షష్టి ఉత్సవాలకు పలు ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి దర్శనం కోసం బారికేట్లు , ధ్వజస్తంభం వద్ద క్యూ లైన్లు , స్వామివారి పుట్ట వద్ద రద్దీ లేకుండా చూడాలన్నారు. వైద్య , అగ్నిమాపక సిబ్బంది , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బొమ్మినంపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం మండలంలోని బొమ్మినంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్ ,తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా ,ఎంపీడీవో వై రామకృష్ణ ,సిఐ రవికుమార్ ,ఆలయ ఏసీ గంగా శ్రీదేవి ,వివిధ శాఖల అధికారులు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి , బొర్రా చలమయ్య , కోడూరు శేషుబాబు ,ఏ ఎన్ బాబు ,పోసిన పాండురంగారావు , వీరంకి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి

**– మండల పరిషత్ సమావేశంలో జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు**




**పోడూరు,మేజర్‌న్యూస్ :** సర్పంచులు, ఎంపీటీసీలను సమన్వయం చేసుకొని అధికారులు గ్రామాల్లో సమస్యలను పూర్తిస్థారులో పరిష్కరించాలని పోడూరు జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలపరిషత్ సర్వసభ్యసమావేశం శుక్రవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు వద్దకు వచ్చి ప్రజలు సమస్యలు చెప్పుకుంటారని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు దృష్టికి తీసుకొచ్చినప్పుడు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కొమ్ముచిక్కాల నుంచి లంకలకోడేరు వెళ్లే ఆర్అండ్ రోడ్డు కావవరం వద్ద పెద్దపెద్ద గోతులుతో అధ్వానంగా ఉందని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని జడ్పిటీసీ గుంటూరి పెద్దిరాజు ఆర్జిండ్ కి అధికారులను కోరారు. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎంపీటీసీలకు నెల నెలా ఇచ్చే రూ.3వేలు గౌరవవేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కొత్తగా ఇచ్చిన డిజిటల్ రేషన్ కార్డులు తప్పులు తడకలుగా ఉన్నాయని వాటిని సరిచేసి కొత్తకార్డులు ఇవ్వాలని పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావు కోరారు. ఈసమావేశంలో వైస్ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఎంపీడీవో బి.మంగాకుమారి, తహశిల్దార్ ఎస్ఎం.ఫాజిల్, సర్పంచులు, ఎల పీటీసీలు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన చేనేత విభాగం నేత మల్లికార్జునుడు



**పోడూరు,మేజర్ న్యూస్ :** వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ప్రదాన కార్యలయంలోని పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన పంచాయితీ బోర్డు మెంబర్ సభ్యులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు వీరా మల్లికార్జునుడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి స్పందించి అక్కడి విషయాలు అడిగినట్లు తెలిపారు.మల్లికార్జునుడుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను గళమెత్తాలని, పార్టీ ప్రయోజనాల కోసం విస్తృత స్థాయిలో ఉద్యమించాలని జగన్మోహన్ రెడ్డి సూచించి నట్లు ఆయన తెలిపారు.

## మండల టిడిపి అధ్యక్షులుగా రజనీ కుమార్ ప్రమాణస్వీకారం





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండల టిడిపి అధ్యక్షులుగా పాముల రజనీ కుమార్ ప్రమాణస్వీకారం జరిగింది, జల జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హాజరయ్యారు, ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసే వ్యక్తి పాముల రజిని అని రెండో పర్యాయం పదవి దక్కడం ఆయన కష్టానికి ఫలితం అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, పార్టీ పరిశీలకుడుపెచ్చెట్టి చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థిని,విద్యార్థులు గ్రంథ పఠనం అలవర్చుకోవాలి



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** బాల బాలికలు గ్రంథ పఠణాన్ని అలవర్చుకోవాలని సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక కోరారు శుక్రవారం ఉదయం పెనుమంట్ర మండలం పెనుమంట్ర లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పెనుమంట్ర శాఖ గ్రంథాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం అలవర్చుకోవడానికి వేదిక గ్రంథాలయం అని అన్నారు. ఉప సర్పంచ్ భూపతి రాజు శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయురాలు కే శారద ఎంపీటీసీ సభ్యురాలు సిహెచ్ మంగాదేవి విద్యార్థులతో కలిసి రాలి నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామ గ్రంథ పాలకుడు ఆర్ దాన కృష్ణ ఎస్ రవి అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రంథ పాలకుడు డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

– అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు – పెనుమంట్ర శ్రీ వేణుగోపాలస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 9 10 తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కేత వెంకమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడు బాలం వెంకట్రావు కుటుంబ సభ్యులు ప్రోత్సాహ బహుమతుల అందించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎనిమిదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 2000, తొమ్మిదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 3వేలు, పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 5వేలు, విద్యార్థినికి 5వేలు15 వేల రూపాయలు ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. కేతా వెంకమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా బహుమతులు అందజేసినట్లు బాలం వెంకట్రావు తెలిపారు.